వ్య.కా.స (బీకెఎంయు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా కే బీముడు, పురం అప్పారావు

విశాలాంధ్ర- విజయనగరం టౌన్: వ్యవసాయ కార్మిక సంఘం (బీకెఎంయు) జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కందేపల్లి భీముడు, పురం అప్పారావు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అమర్‌భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలీ రూ.600లు ఇవ్వాలని సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్భాటంగా ఇస్తున్న ఇల్లుకు బిల్లులు ఇల్ల స్థలాలు పట్టణంలో కనీసం రెండు సెంట్లు పల్లెల్లో భూమి ఇవ్వాలన్నారు. ఇల్లు నిర్మాణం కోసం ఐదు లక్షల ఇవ్వాలని, సిమెంటు ఇసుక సినిమా ఉచితంగా ప్రభుత్వం ఇవ్వాలన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని భూమిలేని పేదలకు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు భోగి ప్రభాకర్, సహాయ కార్యదర్శి సీతయ్య ,కోశాధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎంపీ బెల్లాన

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం పిరిడి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ,జిల్లా పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్ హాజరై వారి చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధుల మంజూరు చేసి రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని రానున్న 2024 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ని గెలిపించి మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీ,వేణుగోపాలనాయుడు, జడ్పీటీసీ సంకిలి శాంతకుమారి,సర్పంచ్ తుట్ట వరలక్ష్మి, జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు బొత్స కాశినాయుడు,మాజీ సర్పంచ్ కొల్లి రామకృష్ణ, వైసీపీ నాయకులు కొల్లి రామినాయుడు,గొర్లె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు పవన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: వాలంటీర్లకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరుతూ నెల్లిమర్ల మండలం సతివాడలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మ దహనంచేశారు. కార్యక్రమానికి సర్పంచి రేవళ్ల శ్రీని వాసరావు, ఎంపీటీసి సభ్యులు రెడ్డి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ వలంటీర్లు వల్ల అమ్మాయిలు రాష్ట్రంలో కనబడకుండా పోయారని చెప్పడం హేయమైన చర్యగా అభివర్ణించారు. అతితక్కువ పారితోషికంతో వలంటీర్లు ప్రజాసేవ చేస్తున్నారని చెప్పారు. తక్షణమే వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలు పవన్ కల్యాణ్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

అగ్నిప్రమాద బాధితులకు కర్రోతు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-భోగాపురం: అగ్నిప్రమాద బాధితులకు నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు, టిడిపి మండల సీనియర్ నాయకుడు నీలాపు అప్పలరామిరెడ్డి ఆర్థిక సహాయం అందించారు. మండలంలో రెడ్డి కంచేరు గ్రామంలోని ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయిన పాన్ షాప్, సెలూన్ యజమానులు మైలపల్లి లక్ష్మి, పొట్నూరు అప్పలనరసయ్యలకు ఒక్కొక్క షాపుకి 20,000 చప్పున మొత్తం రెండు షాపులకు 40,000 రూపాయలును పోలిపల్లిలో తన స్వగృహం వద్ద బాధితులకు బంగార్రాజు ఆర్థిక అందించారు. అలాగే మండల సీనియర్ నాయకులు నీలాపు అప్పలరామిరెడ్డి ఒక్కొక్కరికి 5000 చప్పున రెండు షాపులకు 10,000 ఆర్థిక సాయం చేయడం అందించి తమ పెద్ద మనసును చాటారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బైరెడ్డి రామకృష్ణారెడ్డి, నగిరెడ్ల దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

మెంటాడ లో పవన్ దిష్టిబొమ్మను దహనం చేసిన వాలంటీర్లు

విశాలాంధ్ర-మెంటాడ: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం మెంటాడ కేంద్రం లో వైసీపీ నాయకులతో కలిసి వివిధ సచివాలయ వాలంటీర్లు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్న తమను తన వ్యాఖ్యలతో అవమానించినందుకు పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలని కోరారు. పవన్ కళ్యాణ్ డౌన్ డౌన్ అంటూ నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

మౌనదీక్షలో పాల్గొన్న కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు

విశాలాంధ్ర-విజయనగరం: విజయవాడలో బుధవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో విజయనగరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి సతీష్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా చేపట్టిన మౌన సత్యాగ్రహ దీక్ష లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ, అధ్యక్షులు గిడుగు రుద్రరాజు , ఆధ్వర్యంలో విజయవాడ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సీతం లో 'సేల్స్‌ఫోర్స్' పై ఒకరోజు కార్యశాల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ట్రైల్‌హెడ్ నైపుణ్యంతో 'సేల్స్‌ఫోర్స్' పై ఒకరోజు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలకు, కాలిఫోర్నియాకు చెందిన సేల్స్ ఫోర్స్ డాట్ కామ్ టెక్నికల్ ఆర్కిటెక్ట్ డైరెక్టర్ శ్యామ్. కొండక ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సమయపాలన ప్రాముఖ్యతను వివరించారు . సమయపాలన అనేది సేల్స్‌ఫోర్స్‌కు ప్రయోజన కారిగా ఉంటూ వ్యాపార అభివృద్ధికి ఉత్తమ మార్గాలలో ఒకటి అని అతను పేర్కొన్నాడు. మెరుగైన ఫలితాల కోసం, ప్రాంప్ట్‌లను సమర్థ వంతంగా సృష్టించడానికి అనుకూలమైన సాంకేతికతలు మరియు వ్యూహాలను కూడా వివరించారు .అతను సాధారణ ఖాతా ప్రణాళిక, సేల్స్ ఫోర్స్ ఉపయోగించి నమ్మకమైన రిపోర్టింగ్ జోడించారు. నిజ-జీవిత అనువర్తనా లను పరీక్షించడం మరియు మెరుగుపరచడం మరియు సేల్స్‌ఫోర్స్ సాంకేతికతను ఉపయోగించడం ద్వారా ఆదాయాన్ని పెంచడం మొదలైనవి ఈ కార్యశాలలో ప్రధాన అంశాలు. ఈ కార్యశాలలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణ్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పవన్ వ్యాఖ్యలపై మండిపాటు

వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-తెర్లాం: మండల లోనాయకులు మరియు వాలంటీర్స్. తమకు వెంటనే క్షమా పణ చెప్పాలని. అలాగే వాలంటీర్స్ గురించి అనుచిత వ్యాఖ్యలపై వాలంటీర్స్ అందరూ కూడా తెర్లం పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసి తగు చర్యలు తీసుకోమని కోరడం జరిగింది. కార్యక్రమంలో తెర్లం మండల ఎంపీపీ నర్సుపల్లి ఉమా లక్ష్మి, మండల జేసీసీ వైస్ ఎంపీపీ చేపెన సత్యనారాయణ జడ్పీటీసీ గర్భపు రామారావు ఎంఎల్ఓ జానకిరామ్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు వాలంటీర్లకు మద్దతుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వాలంటీర్ల వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్న వైసీపీ

జనసేన అధ్వర్యంలో ఎస్.కోటలో కొవ్వొత్తుల ర్యాలీ..

విశాలాంధ్ర-శృంగవరపుకోట: వాలంటీర్ల వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని జనసేన నాయకులు వబ్బిన సత్తిబాబు, వబ్బిన సన్యాసి నాయుడు ధ్వజమెత్తారు. ఎస్.కోట పట్టణంలో జనసేన నాయకులు, కార్యకర్తలు మంగళవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు వబ్బిన సత్తిబాబు, సన్యాసి నాయుడు ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థను వైసీపీ పార్టీ దుర్వినియోగంచేస్తూ వారితో వెట్టి చాకిరి చేయిస్తున్నదని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను వైసీపీ నాయకులు వక్రీ కరించి వాలంటీర్లను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఈ రెచ్చగొట్టే ధోరణిని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వాలంటీర్లకు ఉద్యోగులుగా, వ్యాపార వేత్తలగా స్వయం ఉపాది కల్పించాలని పవన్ కళ్యాణ్ ఆశిస్తున్నారని స్పష్టం చేశారు. జనసేన వస్తే తప్పక వాలంటీర్లకు అటువంటి అవకాశాలు కల్పిస్తారని జనసేన తరపున బరోసా ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వేపాడ, ఎస్.కోట, కొత్తవలస, ఎల్.కోట, జామి మండలాల పార్టీ అధ్యక్షులు సుంకర అప్పారావు, కోట్యాడ రామకోటి, నక్కరజు సతీష్, వర్మరాజు, సతీష్, చిన్ని, అరిగి సన్యాసిరావు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల శంకుస్థాపనలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలో రూ.58 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శంకు స్థాపన చేసారు. 7, 8, 9 డివిజన్లో రహదారులు, కల్వర్టుల నిర్మాణ పనులను ప్రారంభించారు. 7వ డివిజన్ ఎఫ్.సి.ఐ గొడౌన్ వద్ద, 8 వ డివిజన్ కానుకుర్తి వారి వీధిలో రహదారి నిర్మాణానికి, 9వ డివిజన్ రాజ్యలక్ష్మి థియేటర్ వద్ద రహదారి, గోశాల, మజ్జివీధి ప్రాంతాలలో రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అలాగే స్థానికులు వినతి రూపంలో ఇచ్చిన సమస్యలను కూడా వెను వెంటనే పరిష్కరించారు. రాజ్యలక్ష్మి థియేటర్ వద్ద ఉన్న పాఠశాలలో బోరింగ్ లేదని ఉపాధ్యాయులు డిప్యూటీ స్పీకర్ దృష్టికి తెచ్చిన వెంటనే పాఠశాలలో బోరింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే 7వ డివిజన్లో దివ్యాంగురాలు అయిన బూరలీలకు త్రిచక్ర వాహనాన్ని అందించారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్చార్జిలు అల్లు చాణిక్య, గుజ్జల నారాయణరావు మాట్లాడుతూ నగరంలో స్ఫూర్తిదాయకమైన అభివృ ద్ధి సాగుతుందన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆధ్వర్యంలో ఆయన కృషితో నగరంలో అన్ని ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించబడుతున్నాయన్నారు. దీంతో నగరంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి ప్రత్యక్షంగా కనిపిస్తోందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పనులు కొన్ని అయితే, స్థానికంగా వినతి రూపంలో వచ్చిన పనులకు మోక్షం కల్పిస్తూ మరికొన్ని నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముచ్చులయ యాదవ్, జోనల్ ఇన్చార్జిలు కోలగట్ల కృష్ణారావు, రెడ్డి గురుమూర్తి, బొద్దాన అప్పారావు, బోడ సింగి ఈశ్వరరావు,కార్పొరేటర్లు పొంతపల్లి మాలతి, సయ్యద్ గౌస్, పొంతపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ-రాయపూర్ రహదారి పనులు పరిశీలించిన కలెక్టర్

జాతీయ రహదారిపై మొక్కలు నాటిన అధికారులు

విశాలాంధ్ర-జామి: విశాఖ-రాయపూర్ జాతీయ రహదారి-130 నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ గురువారం సాయంత్రం పరిశీలన చేసారు. కంటకాపల్లినుంచి కొర్లాం వరకు ఉన్న సెక్షన్ పనుల ప్రగతిని ఎన్‌హెచ్ఎఐ పిడి రోహిత్‌కుమార్, డిప్యూటీ మేనేజర్ కిరణ్‌కుమార్‌లు కలెక్టర్‌కు వివరించారు. అనుకున్న విధంగా వేగవంతంగా పనులు సాగుతున్నాయని, త్వరగా పూర్తిచేసేందుకు కృషిచేయాలని కలెక్టర్ నిర్మాణ ప్రతినిధులకు సూచించారు. అనంతరం ఆజాద్‌కీ అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జాతీయ రహదారికి మధ్యలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈమొక్కలను కలెక్టర్ నాగలక్ష్మిఎస్, ఆర్‌డివో సూర్యకళ, పిడి రోహిత్ కుమార్‌ల చేతుల మీదుగా నాటించారు. జాతీయ రహదారిని సుందరంగా మొక్కలతో తయారు చేయాలని అధికారులు నిర్మాణ దారులకు సూచించారు. విద్యార్థులకు మొక్కల ఆవశ్యకతను కలెక్టర్ నేరుగా వారితో మాట్లాడి వివరించారు. కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ జి.హేమంత్‌కుమార్, కన్సెల్టెన్సీ కాంట్రాక్టర్స్ జిఎం జివి రావు, ప్రాజెక్టు హెడ్ ఎస్ రాజశేఖర్, టిఎల్ అర్జున తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ రాజేష్



విశాలాంధ్ర-వేపాడ : మత్తు పదార్థాలు వినియోగించడం వల్ల మనుషుల ఆరోగ్యం క్షీణించి అనారోగ్యం పాలై జీవితాలు నాశనం అవుతున్నాయని వల్లంపూడి ఎస్సై కే రాజేష్ అన్నారు. బుధవారం మండలంలోని వల్లంపూడి గ్రామంలో బజారు సెంటర్లో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు.

ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం అధిక ధరలను అదుపు చేయడం లో పూర్తిగా విఫలం చెందిందని తక్షణమే పెరిగిన నిత్యవసర వస్తువు ధరలు వెంటనే తగ్గించాలని. సర్ చార్జీలు పేరుతో పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలని ఖాళీగా ఉన్న రెండు లక్షల 30 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అఖిల భారత యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోట మాట్లాడుతూ ఇప్పటికే గ్యాస్ కరెంట్, చార్జీల మోతతో సతమతమవుతున్న తరుణంలో ఇలా నిత్యవసర వస్తువుల ధరలు అమాంతంగా పెరగడంతో మూలిగే నక్కపై తాటి పండు పడే చందంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంతి జగన్మోహన్ రెడ్డి అధికారులోకి వచ్చిన తర్వాత రైతులు పండించిన పంటకి గిట్టుబాటు అవటం లేదని .రైతు పండించే పంటలు దళారుల పాలవుతుందని చదువుకునే నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నిలువునా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేశాయని ఆరోపించారు. ఏపికి ప్రత్యేక హోదా తెస్తానని, పరిశ్రమలు ఏర్పాటు చేస్తానని, నిరుద్యోగ భృతిఇస్తానని, ఆడపిల్లలకు రక్షణ కల్పిస్తానని .మద్యపానం పూర్తిగా నిషేధిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారుతుందని ఆరోపించారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఈ సందర్భంగా ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు విద్యుత్ ఛార్జీలు తక్షణమే తగ్గించాలని వివిధ ప్రభుత్వ శాఖల ఖాళీగా ఉద్యోగాల నియామకానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

మొక్కజొన్నలో అంతర పంటలతో అదనపు ఆదాయం

విశాలాంధ్ర-గరివిడి : మొక్కజొన్న లో అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చునని రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలిపారు. మండలంలో చందాపురం గ్రామం లో మొక్కజొన్నలో అంతర పంటలు అదనపు ఆదాయం లభిస్తుందని, ప్రకృతి వ్యవసాయంలో భాగంగా మొక్కజొన్న సాలు మధ్యలో పెసలు మినుములు ఉలవలు గోంగూర తోటకూర వేసుకొని ప్రధాన పంట మొక్కజొన్న తో పాటు అదనపు పంటలు అపరాలు కూడా ఆదాయం పొందవచ్చునని, దీనివల్ల కలుపు నివారణ అవుతుందని కుప్ప నాగమణి రైతులకు వివరించారు గట్లు చుట్టూ కంది, బంతి, చిక్కుడు బెండ , బీరపాదుల వంటి పెట్టడం వల్ల మొక్కజొన్నలో పురుగు ఉధృత తగ్గుతుందని, దీని వలన రైతు ఆదాయం పొందవచ్చు వివరించారు. మొక్కజొన్నలు ముందుగానే కత్తిరి పురుగు నివారణకు గుడ్లు దశలో అరికట్టువచ్చునని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంలో నీమాస్త్రం ఖర్చు లేకుండా తయారు చేసుకుని వేయడం వల్ల గుడ్ల దశలో పురుగును అరికట్టవచ్చునన్నారు.

నిమస్త్రమ్ తయారీ విధానం : 200 లీటర్ల ఒక డ్రమ్ము తీసుకోవాలి అందులో 180 లీటర్ల నీరు పోయాలి 10 కేజీల వేపాకు ముద్ద చేసి డ్రమ్ములో వెయ్యాలి పది లీటర్ల ఆవు మూత్రం డ్రమ్ములో వేసి రెండు కేజీల పేడ వెయ్యాలని, ఈ మూడు వేసిన తర్వాత బాగా కలియ బెట్టాలి. మూడు రోజులు తర్వాత గుడ్డలో వడపోసి పంటపై పిసికారి చేసుకోవాలి ఈ విధంగా రైతు ఖర్చు లేకుండా కత్తెర పురుగు గుడ్ల దశల్లో అరికట్టవచ్చు అంటూ ప్రకృతి వ్యవసాయ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఐసిఆర్ పిసిడి రామకృష్ణ నిలబోయిన అప్పన్న రైతులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

ఓటరు జాబితా తయారీలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి : కలెక్టర్ నిశాంత్‌కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం: ఎలక్షన్ కమీషన్ నిబంధనలు ఖచ్చితంగా పాటించి, ఓటర్ల జాబితాను సంసిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఓటరు నమోదుఅధికారులు, మండల తహశీల్దార్లు, ఇతరఅధికారులతో బుధవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ నిబంధనలు ప్రతీఒక్క అధికారి తూ.చతప్పక పాటించాలన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లజాబితాను సంసిద్ధం చేయాలని అన్నారు. 18.సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ఫారం 6 గురించి తెలియజేసి ఓటర్లగా నమోదు చేయవలసిన బాధ్యత ఎన్నికల అధికారులు, వి. ఆర్. ఓ. లపై వుందని, తొలగింపులపై ఫారం 7 ద్వారా ప్రజలకు తెలియజేసి నోటీసు ఇచ్చి ఎందుకు ఓటు తొలగిస్తున్నామో ఓటరుకు తెలియజేసి మాత్రమే ఓటు తొలిగించాలని తెలిపారు. ఒకరికి ఒక ఓటు మాత్రమే ఉండాలని, ఇతర జిల్లాలో లేక నియోజకవర్గంలో అదనంగా నమోదై ఉంటే క్షుణ్ణంగా పరిశీలించి తొలిగించాలని అన్నారు. ఐ. టి. ఐ. పాలిటెక్నిక్, డిగ్రీ, పీజీ.మెడికల్. కాలేజీలలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి కొత్తగా ఓట్లు నమోదు చేయాలని తెలియ జేశారు. ఓటరు లిస్టులలో ఫోటో స్పష్టంగా ఉందో లేదో చూసుకొని పక్కా ఫోటో పొందుపర్చాలన్నారు. ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించాలని వలసలు వెళ్లిన వారి లిస్ట్ పక్కాగాఉండాలని, ఒకేఇంట్లో 10 ఓట్లుమించి ఉంటే క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు.జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమంలో నిమగ్నం అవుతూనే పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమగు సదుపాయాలను పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో మరుగుదొడ్లు, విద్యుత్, డబుల్ డోర్ రూమ్స్ తదితర సౌర్యాలు ఉన్నదీ లేనిదీ ఇప్పటి నుండే తనిఖీ చేయాలని ఆయన సూచించారు. ఎన్నికలకు పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉంటే ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించవచ్చని, దానికి ప్రతిఒక్క అధికారి అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకట రావు, డి. సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్న వైసీపీ : జనసేన ఎద్దేవా

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ జంక్షన్లో వాలంటీర్లు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని మక్కువ పోలీస్‌స్టేషన్లో వినతి పత్రం అందజేశారు మక్కువ జనసేన నాయకులు గేదెల రిషవర్ధన్ అనంతరం మక్కువ జంక్షన్ లో రాస్తారోకో నిర్వహించి ఈ వైసీపీ ప్రభుత్వం ఒక వాలంటరీకి కేవలం 5వేలు జీతం ఇచ్చి వారి రాజకీయ ప్రయోజనాలకు మిమ్మల్ని వాడుకుంటున్నారని అది మీరు అర్థం చేసు కోవాలని ఆయన కోరారు జనసేన పార్టీ మరియు పవన్ కళ్యాణ్ గారు ఎప్పుడు వాలంటీర్ పట్ల అసభ్యంగా ప్రస్తావించలేదని ఆయన అన్నది కేవలం తప్పుని ప్రోత్సహిస్తున్న వాలంటీర్లని మాత్రమే అన్నారని కానీ ఇక్కడ ఉన్న వాలంటీర్లకు ఎందుకు కోపం వస్తుందో వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నాం అని అన్నారు మరియు వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయి అన్నారు సామాన్య ప్రజలు అందుకోలేనంతగా ఎదిగిపోయాయని ఎద్దేవా చేశారు కరెంటు బిల్లులు గ్యాస్ ధరలు నిత్యవసర ధరలు రోడ్లు డ్రైనేజీలు ఇలా చెప్పుకుంటూ పోతే మన మక్కువ లో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. గ్యాస్ ధరలు కరెంటు చార్జీలు నిత్యవసర సరుకులు ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మక్కువ తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వోకి వినతిపత్రం అందించారు.

ఓటర్ల జాబితాలో తప్పులు సరిచేయాలి

పీవో కల్పన కుమారి

విశాలాంధ్ర-సీతంపేట: ఓటర్ల జాబితా లో ఎటువంటి తప్పిదాలు ఉండ కూడదని ఐటిడిఎ పీవో కల్పన కుమారి అన్నారు. బుధవారం పాలకొండ నియోజకవర్గంలోని నాలుగు మండలాల బిఎల్వోలతో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పీవో మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుండి ఆగస్ట్ 21వ తేదీ వరకు బి ఎల్ వో ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి ఓటర్ల జాబితాలోని తప్పిదాలను సరిచేయాలని అన్నారు. సున్నా నంబర్ తో ఉన్న ఇంటి పేర్లను జాబితాను బాగా పరిశీలించి వాటిని సరిచేయా లన్నారు. ఒక కుటుంబంలోని సభ్యులంతా ఒకే పోలింగ్ స్టేషన్లో ఉండాలని అన్నారు. ప్రతీ మండలంలో ఒక నోడల్ బి ఎల్ వో ని పెట్టుకోవాలని అన్నారు పారం 8 ద్వారా తప్పులను సరిదిద్దుకోవాలని అన్నారు. బి ఎల్ వో లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ నుంచి ఎప్పటికప్పుడు వచ్చే సూచనలు అందరూ తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తహశీల్దార్లు, డీటీలు, ఎన్నికల డీటీలు, ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజ్ హాస్టల్ కి అనుసంధానం చేయాలి

విశాలాంధ్ర-కొమరాడ: కొమరాడ జూని యర్ కాలేజ్ అనుబంధంగా హాస్టల్‌ను ఏర్పాటుచేయాలని జూని యర్ కాలేజీ విద్యార్థులతో నిరసనగా ర్యాలీచేసి అనం తరం కొమరాడ తాసిల్దార్ కార్యాలయం వరకు ధర్నా నిర్వహించారు అనంతరం తాసిల్దార్ సిహెచ్ రాధాకృష్ణ వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా పి డిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. భాస్కరరావు మాట్లాడుతూ కొమరాడ ప్రభుత్వం జూనియర్ కాలేజీలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి విద్యార్థులు చదువుకుంటున్నారు. కానీ అక్కడ హాస్టల్ సదుపాయం లేక కుంతేసు, పూడేసు, ఎండబద్ర, మాదలింగి మొదలగు గిరిజన పంచాయతీ విద్యార్థులు చదువుకోలేక పోతున్నారు. వారు హాస్టల్ సదుపాయంలేక పార్వతీపురం, బొబ్బిలి, కురుపాం వంటి దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే పరిస్థితి ఏర్పడుతుంది. మరోవైపు కొమరాడలో హాస్టల్ లేక కాలేజీలో పూర్తిస్థాయిలో విద్యార్థులు చేరకపోవడం వల్ల చాలా సీట్లు మిగిలిపోతు న్నాయి. 700 కు పైబడి విద్యార్థులు ఉండవలసిన కాలేజీలో కేవలం 300కు మించి విద్యార్థులు ఉండటం లేదు. కావున కొమరాడలో హాస్టల్ ఏర్పాటు చేసి దూర ప్రాంత, గిరిజన విద్యార్థులకు హాస్టల్ ను ఏర్పాటు చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు ఈ సమస్యను పరిష్కరిం చకపోతే భవిష్యత్తులో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ జిల్లా అధ్యక్షులుకె. సోమేష్ పిడిఎస్ఓ నాయకులు సాయి, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

21న జాబ్ మేళా

ఎమ్మెల్యే పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ వారి అధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా పార్వతీపురం లోని శ్రీ వెంకటేశ్వర గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ లో ఈ నెల 21న అనగా శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన పార్టీ కార్యలయంలో మెగా జాబ్‌మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు .ఈ మేళాకు 19 కంపెనీ ప్రతినిధులు(ఐటీ ఫార్మాహెల్త్ బ్యాంకింగ్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమోటివ్ రిటైల్ సెక్టార్స్ హాజరవుతారన్నారు. ఈ చక్కటి అవకాశాన్ని నిరోద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు . పదో తరగతి , ఇంటర్ , ఐటీఐ, డిప్లొమా,డిగ్రీ , పీజీ , బి.టెక్, ఎంబీఏ చదివిన అభ్యర్థులు అర్హులు అని వారు తమ వివరములు ఏపీ ఎస్ఎస్ డిసి వెబ్ సైట్ నమోదు చేసుకోవాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయికుమార్ తెలిపారు. మరిన్ని వివరాలకు 6305110947, 6303493720,7993795796 నంబర్లును సంప్రదించాలన్నారు.

సిపిఐ నాయకుల ముందస్తు అరెస్టు...

ఎల్విన్పేట పోలీసు స్టేషన్ లో నిర్బంధంలో ఉన్న సిపిఐ నాయకులు

విశాలాంధ్ర-కురుపాం: గుమ్మలక్ష్మీపురం పోలీస్‌స్టేషన్‌లో సిపిఐ నాయకులను నిర్బంధించారు. గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రం దగ్గర రెసిడెన్షియల్ స్కూల్ దిగువన ఫారెస్ట్ భూములలో ఇళ్ల స్థలాలకై పోరాడుతున్న సీపీఐ నాయకులను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి జైలులో నిర్బంధించారు. 107, 41 ఇలాంటి ఐదు కేసులు వీరిపై బనాయించారు. పోలీసుల నిర్బంధంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సురయ్య జిల్లా సమితి సభ్యులు పువ్వుల ప్రసాద్ ఉన్నారు.

మాతృ మరణాల పై జిల్లా సబ్ కమిటీ సమీక్ష



విశాలాంధ్ర-పార్వతీపురం: జూన్ నుండి ఇప్పటివరకు జిల్లాలో సంభవిం చిన మాతృ మరణాల పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు అధ్యక్షతన సంబంధిత వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తో జిల్లా ఆరోగ్య కార్యాలయంలో బుధవారం సబ్ కమిటీ సమీక్ష నిర్వహిం చారు. సాలూరు, జియ్యమ్మవలస, మక్కువ, కురుపాం మండలాల్లో జరిగిన మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్షలో అందుకు గల కారణాలను విశ్లేషించి ఆశా, అంగన్వాడీ, ఎఎన్ఎమ్, సూపర్ వైజర్, వైద్యుల ఆరోగ్య తనిఖీ వివరాలు, పరీక్షలు, పర్యవేక్షణ, ఏ ఏ ఆసుపత్రులకు రిఫర్ చేశారు, ఏ విధమైన ప్రమాదకర సూచికలు గుర్తించబడ్డాయి తదితర అంశాలను పరిశీలించి అందుబాటులో ఉన్న వైద్యసేవలు ఎంత వరకు వినియోగించడం జరిగిందని ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ బి.వాగ్దేవి, కమిటీ నోడల్ అధికారి డిఐఒ డాక్టర్ టి. జగన్మోహనరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినోద్, డిప్యూటీ డిఎమ్ హెచ్ఒ లు డాక్టర్ విజయపార్వతి, డాక్టర్ వెంకటరమణ, ఎపిడిమియాలజిస్ట్ డాక్టర్ నవీన్, గైనకాలజిస్ట్ లు వైద్యాధికారులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

జన సైనికులు, వీరమహిళలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు వినతి

విశాలాంధ్ర-పార్వతీపురం: జనసేన అదినేత పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన పార్వతీపురం నియోజక వర్గంలోని నేతలు, జన సైనికులు, వీరమహిలలు కలిసి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కువినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో అనిల్ చంద్రిక, రాజన్నబాలు, స్వామి నాయుడు, అప్పలనాయుడు,ఖాతా విశ్వేశ్వరరావు, రెడ్డి కరుణ, చిట్లు గణేశ్వరరావు, గొర్ల చంటి, గుంట్రెడ్డి గౌరీ శంకర్, రాజాన రాంబాబు, కర్రీ మణికంఠ, సురేష్, అన్నా బత్తుల దుర్గాప్రసాద్, నాని, పైల అప్పలరాజు, పైల శ్రీను, అక్కెన భాస్కర్, బలరాం, ప్రవీణ్, దుర్గ, కేశవరావు, పోలి నాయుడు తదితరుల పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సీతానగరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు పాటి శ్రీను ఆధ్వర్యంలో జనసైనికులు వాలంటీర్లు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.

సూరమ్మపేట, మరిపివలస పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ మువ్వల



విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని సూరమ్మపేట, మరిపివలస గ్రామాల్లో ప్రాదమిక పాఠశాలలను మండల విద్యా శాఖాధికారి-2 మువ్వల వెంకటరమణ బుదవారం సందర్శన చేశారు. ఉపాధ్యాయుల హాజరు, పలు రికార్డుల పరిశీలన, మిడ్డే మీల్స్ తనిఖీ తదితర అంశాలను పరిశీలించి వారికి తగు సూచనలు సలహాలను తెలియజేసి పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే తగ్గించాలి

విశాలాంధ్ర-దత్తిరాజేరు: రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు బుధవారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ ప్రభుత్వం ఎనిమిది సార్లు విద్యుత్ చార్జీలను పెంచి స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీల పేరుతో బాధితుందని పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచిందని పాదయాత్ర సమయంలో హామీ ఇచ్చిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఎక్కడని ? ముందు చూపు లేకుండా సోలార్, విండ్ ప్రాజెక్టులను కమీషన్ కక్కుర్తికి ఆశపడి అటకెక్కించారు గత తెలుగుదేశం ప్రభుత్వం చాలా సమర్థతతో పేదవాడి పై బిల్లులు భారం లేకుండా 24 గంటలు విద్యుత్తును అందించారని ఎస్సీ ఎస్టీ వర్గాలకు గత ప్రభుత్వం ఇచ్చిన రాయితీ విద్యుత్తును కూడా అందించలేకపోతుంది. స్లాబ్ పద్ధతిని కూడా ఇష్టానుసారం పెంచేశారు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తక్షణమే విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని అధికంగా వచ్చిన బిల్లులను వాయిదాల రూపంలో కట్టేందుకు అవకాశం ఇవ్వాలని అన్నారు.

ప్లాస్టిక్ భూతంతో భూగోళానికి తీవ్ర అనర్థం..

ప్లాస్టిక్ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ప్లాస్టిక్ భూతంతో భూగోళానికి తీవ్ర అనర్థమని ప్రిన్సిపాల్ శివకుమార్ హెచ్చరించారు. ప్రపంచ ప్లాస్టిక్ నివారణ దినోత్సవం సందర్భంగా రవీంద్ర భారతి స్కూల్ విద్యార్థులు బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రపంచమంతా ప్లాస్టిక్ మయం అయి సమాజం అంతటా ప్లాస్టిక్ ముసుగులో జీవన విధానం కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులకు ప్రజలు గురవుతున్నట్లు, అదేకాక భూ కాలుష్యానికి ప్లాస్టిక్ దారితీస్తుందని హెచ్చరించారు. దీనిని నివారించే బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ప్లాస్టిక్ నివారించండి.. పర్యావరణాన్ని కాపాడండి, ప్లాస్టిక్ సంచులు వద్దు.. చేనేత సంచులే ముద్దు అనేటు వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివకుమార్ నేతృత్వంలో జరిగిన ఈ అవగాహన ర్యాలీలో ఉపాధ్యాయుల సంతోష్ శివ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సక్రమంగా విధులు నిర్వహించని వారిపై చర్యలు తప్పవు

డిఎంఎన్‌హెచ్‌ఓ భాస్కరరావు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం పీహెచ్‌సి లో సక్రమంగా విధులు నిర్వహించని పక్షంలో చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి భాస్కరరావు బుధవారం సిబ్బందికి హెచ్చరికలు జారీ చేశారు, ఆకస్మాత్తుగా పిహెచ్‌సి లో రికార్డులు తనిఖీలు నిర్వహించి, ఈ పిహెచ్‌సి లో సుమారుగా 8 సచివాలయాలు ఉన్నవి, ఏ ఒక్క సచివాలయం నుండి మా వరకు కంప్లైంట్స్ రాకుండా సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. సమావేశంలో రోగులనుండి కంప్లైంట్ లేకుండా చూసుకోండి చెప్పడం జరిగింది.

గుడిలోవ గిరిజన గ్రామంలో ఫీవర్స్ సర్వే

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పంచాయతీ శివారులోని గుడిలోవ గిరిజన గ్రామంలో కొట్టాం పీహెచ్సీ వైద్యాధికారిణి జె.హారిక ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది బుధవారం ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే చేశారు. అదే విధంగా ఎల్సీడీసీ సర్వే కూడా చేపట్టారు. ఎంపీహెచ్ఏ- టి.శంకరరావు, ఆశా వర్కర్ల సాయంతో పలువురికి రక్త పరీక్షలు చేయడంతో మాత్రల పంపిణీ చేసారు. జ్వర పీడితులకు రక్త పూతలు తీశారు. రానున్న కాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలని మరిగించి వడగట్టిన వేడినీటు త్రాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గిరిజనులకు సూచించారు. స్థానిక త్రాగునీటి బావిని క్లోరినేషన్ చేయించారు. ఇక వర్షాకాలంలో వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తినకూడదని గిరిజనులకు సూచించారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు టీకాలు, గర్భిణులకు ప్రసవాలు ఆసుపత్రిల్లోనే జరగాలని, నెలలు నిండిన గర్భిణులను సకాలంలో ఆసుపత్రులకు చేర్చాలని అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన వైద్య శిబిరంలో 32 మందికి పరీక్షలు చేశారు. బీపీ, షుగర్, చర్మవ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

చినుకుపడితే చిత్తడే...

ఇదీ అరసాడ వద్ద అర్ అండ్ బీ రోడ్డు దుస్థితి

విశాలాంధ్ర-వంగర : మండలం నకు సంబంధించి నంత వరకూ వంగర నుంచి రాజాం వెళ్లే అర్ అండ్ బీ రోడ్డులో అరసాడ పెట్రోల్ బంకు సమీపం లో నుంచి రాజాం వెళ్లే రోడ్డు లోతట్టు (లోతు) కావటం వల్ల చినుకు పడితే చాలురోడ్డంతా నీటితో మునిగి వాహనాలు రాకపోక లకు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు.ఇంత లోతుగా ఈ రోడ్డు ఉండటం వల్ల ప్రయాణీకులు నీరున్నరోజులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఇటువంగర నుండి రాజాం, అటు రాజాం నుంచి వంగర, కొప్పర, రుషింగి,పార్వతీపురం వెల్లటానికి ఈ రోడ్డు మీదగానే వెళ్లాల్సి ఉంది.ఇటూ,అటూ వెల్తున్న ప్రయానీకులు వర్షం పడే రోజుల్లో అందులో దిగి ప్రయాణించక తప్పటం లేదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం ఇబ్బందులు పడుతున్న విషయం సంబంధిత అధికారులకు తెలిసి నప్పటికీ పట్టించుకోవటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ సమస్య ఈ నాటిది కాదు.గత కొన్నేళ్లుగా ఈ సమస్య ను పరిష్కరించే చర్యలు చేపట్టకుండా ఎన్నాలిలా భాధలు పడా లని ప్రయాణీకులు ప్రశ్నిస్తున్నారు. మంగళవారం రాత్రి పడినకొద్దిపాటి వర్షం కురిసింది.ఈ కొద్దిపాటి వర్షానికే అక్కడ రోడ్డు టూవీలర్లు మునిగి పోయే పరిస్థితి ఉంటే, తుఫాన్,అతిగా వర్షాలు,కురిస్తే ఆ రోడ్డు వద్ద ను నీరుఎంతుంటుందో, ప్రయాణీకుల పరిస్థితి ఈవిధంగా ఉంటుందో వేరే చెప్పక్కర్లేదు. వర్షం నీరు.పోయేందుకు అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ,రోడ్డు లోతట్టు లో ఉండటం వల్ల నీరు బయటకు పోకుండా ప్రయాణీకు లకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అర్ అండ్ బీ అధికారులు కల్పించుకొని రోడ్డును ఎత్తుగా చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రయాణీకులుడిమాండ్ చేస్తున్నారు.

పిఆర్‌టియు నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఈశ్వరరావు, అప్పడుదొరలు ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-సీతానగరం: మండల పిఆర్ టి యు అధ్యక్ష, ప్రదానకార్యదర్శులుగా చప్ప ఈశ్వరరావు (హెచ్ఎం పనుకుపేట), కె.అప్పడుదొర (బగ్గం దొరవలస)లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షుడు వోలేటి తవిటినాయుడు ప్రకటించారు. ఇంతవరకు మండల పి ఆర్ టి యు అధ్యక్ష, కార్యదర్శులుగా పనిచేసిన వారికి బదిలీజరగడంతో కొత్తకార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పలు అంశాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల పి ఆర్ టి యు బాధ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-సీతానగరం: నిడగల్లు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో దీర్ఘకాలం విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులు గౌరీనాథ్, సింహచలం ఎంపిఎస్ బోస్ ల సేవలు అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరడాన శివున్నాయుడు తెలిపారు.బుధవారం బదిలీ జరిగిన ఉపాధ్యాయ సిబ్బందికి ఆత్మీయవీడ్కోలుసభను నిర్వహించారు. ఈ సభలో పాఠశాలసిబ్బంది , విద్యార్థులు, గ్రామపెద్దలు పాల్గొని వృత్తిపట్ల వారి అంకితభావాన్ని ప్రశంసిస్తూ కొనియాడారు.

సాగు హక్కు ధృవీకరణ పత్రాల జారీ

నెలాఖరు వరకు గడువు

జిల్లా లో 10176 కార్డులు లక్ష్యం

జెసి మయూర్ అశోక్

విశాలాంధ్ర-విజయనగరం: జగనన్నన్న సురక్ష కార్యక్రమములో కౌలు రైతు కార్డు ల జారీ అంశం కూడా వున్నందున కౌలు రైతులు కౌలు కార్డులు పొందవచ్చని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు.ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటన లో వివరాలు తెలిపారు.కౌలు కార్డుల మంజూరీ తుది గడువు ఈనెలాఖరు వరకు ఉన్నందున సంబంధిత రైతులు అవకాశాన్నివినియోగించుకోవాలని సూచించారు.ఇందుకు యజమాని నుంచి అంగీకార పత్రము, ఆధార్ కార్డు, తో పాటు కౌలు రైతు ఆధార్ కార్డులు తీసుకొని గ్రామా రెవిన్యూ అధికారి సంప్రదించాలని తెలిపారు., కౌలు కార్డులను పొంది, ప్రభుత్వ పథకాల లబ్దిని పొందవచ్చన్నారు.

2019 లో కార్డుల జారీ ప్రారంభం

పంట సాగు హక్కు ధృవీకరణ పత్రాల జారీ ని ప్రభుత్వం 2019 వ సంవత్సరం నుండి మొదలు పెట్టారు.. కౌలు రైతుల చట్టం1956 ను ప్రభుత్వం, రద్దు పరచి, కొత్త కౌలు రైతుల విధానాన్ని 2019 లో ఏర్పాట చేసింది.. దీని ప్రకారం భూ యజమాని తన పొలాన్ని కౌలుకి ఇచ్చినప్పటికీ, భూ యజమాని యొక్క హక్కులకు వుల్లంఘన కలగకుండా కొత్త విధానాన్ని రూపొందించారు. సదరు గ్రామములో నివసిస్తూ పంట సాగు చేస్తున్న ఏ రైతైనా పంట సాగు హక్కు పత్రం పొందటానికి అర్హుడే. రైతు కొంత పొలం కల్గివుండి, మరికొంత పొలం కౌలు చేస్తున్నా లేదా అసలు భూమి లేని రైతు అయినా కూడా కౌలు రైతు కార్డు కొరకు దరఖాస్తు చేసుకొనవచ్చును. జి.ఒ.యం.ఎస్. నంబరు 96 ప్రకారం సాగు హక్కు ధృవీకరణ పత్రం కల భూమి లేని సాగుదారులకు ఈ సంవత్సరం కూడా వై.యస్.ఆర్.రైతు భరోసా-పి.యం.కిసాన్ పథకం లో లబ్ధి చేకూరును. భూ యజమానికి ఈ అంగీకార పత్రము ఇవ్వటం వలన చట్టపరమైన సమస్యలు తలెత్తకుండా 2019 ఆంధ్రప్రదేశ్ కౌలు రైతులు చట్టం ప్రకారం భూ యజమానులు తమ భూమిని ఎన్ని సంవత్సరాలు కౌలుకి ఇచ్చినప్పటికీ కూడా కౌలు రైతులకు చట్టపరంగా ఎటువంటి హక్కు కల్పించబడలేదు అదేవిధంగా గరిష్ట కవులు పరిమితి కేవలం 11 నెలలు ఉండటం వలన న్యాయస్థానాల్లో కూడా భూ యజమానికి పూర్తి రక్షణ ఉంటుంది. పూర్తిగా వ్యవసాయ భూమిలేని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వారి రైతు భరోసా పథకంనకు అర్హత కల్పించ పడుతుంది. ఈ కార్డులను పొందిన రైతులకు రైతు భరోసా తో పాటూ ప్రభుత్వ పథకాలైన పంటల భీమ యొక్క నష్ట పరిహారము ,వివిధ ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టము తాలూకు పెట్టుబడి రాయితీని ,ఇతర రాయితీలు ,రైతుల నుండి పంటల కొనుగోలుకు సంభందించిన విషయములోను దీనిలో నమోదైన రైతులనుండి మాత్రమే తీసుకోనబడుతుంది.ఈ కార్డులు పొందిన రైతులకు వ్యవసాయ రుణములను,మరియు వీరిని గ్రూపులుగా చేసి %జీా+% (జాయింట్ లయబిలిటీ (గ్రూపు) రుణాలను కుడా మంజూరు చేయాలనీ జిల్లా కలెక్టరు వారు వ్యవసాయ సలహా మండలి సమవేశములలో బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లాలో 10176 కార్డులు లక్ష్యము కాగా ఇప్పటివరకు 6,221(61%) కార్డులను జారీ చేశారు.

తోష్నివాలా జయంతి న అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్‌నడక పోటీలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: వాకర్స్ ఉద్యమ కారులు,మాజీ వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ జె.ఎల్. తోషిని వాల్ 93వ జయంతి పురస్కరించుకొని బుధవారం అయ్యన్నపేటలో కొత్తగా నిర్మితమైన వాకింగ్ ట్రాక్ లో జయంతి వేడుకలను అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకధ్యక్షుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ కర్రోతు సత్యం, విశిష్ట అతిథిలుగా డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కార్యదర్శి టి. చిరంజీవి రావు, అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు మాస్టారు, డిస్ట్రిక్ట్ 102 ఏరియా కో ఆర్డినేటర్ జి. కృష్ణం రాజు, రీజనల్ కౌన్సిలర్ కె. ఎర్నాయుడు మాస్టారు,డిప్యూటీ గవర్నర్ ఈపు విజయ్ కుమార్ మాస్టారు హాజరయ్యారు. ముందుగా వేడుకల్లో భాగంగా తోషిని వాల్ చిత్రపటానికి పూలమాల వేసి వాకర్స్ క్లబ్ పెద్దలంతా నివాళులర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ కర్రోతు సత్యం నడక పోటీలను ప్రారంభించారు. నాలుగు వయస్సు విభాగాల్లో నిర్వహించిన ఈ నడక పోటీలకు జడ్జీ గా వాకర్స్ క్లబ్ గౌరవ సలహాదారులు ఎ.తిరుపతిరావు వ్యవహరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కర్రోతు సత్యం మాట్లాడుతూ వాకర్స్ ఉద్యమానికి ఆదర్శ పితామహుడు జానికీ లాల్ తోషినీ వాల్ అని , ఇటువంటి మహనీయున్ని ప్రతీ నడక సంఘాలు ఆదర్శంగా తీసుకోవాలని, వాకర్స్ మహనీయులు అల్వార్ దాస్, తోషిని వాల్ వారి వంటి ఆశయాలను ఆచరణలో నిలబెట్టడం మనందరి బాధ్యత అని అన్నారు. విశిష్ట అతథులుగా హాజరైన వాకర్స్ పెద్దలు మాట్లాడుతూ నడక ఉద్యమ మహనీయుడు తోషిని వాల్ జయంతి సందర్భంగా నడక పోటీలను నిర్వహించటం అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు నడక సభ్యుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని, ప్రతీ ఒక్కరూ నడచి ఆరోగ్యాన్నీ కాపాడుకోవాలని,మనం బాగుంటేనే సమాజం బాగుంటుందని అన్నారు. అనంతరం నడక పోటీల్లో గెలిచిన విజేతలకు, పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన వాకర్స్ పెద్దలు అందజేశారు.ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో గెలుపొందిన విజేతలకు గురువారం నాడు తోషినీ వాల్ భవనంలో జరిగే తిషినీ వాల్ జయంతి వేడుకల్లో వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఎస్పీ.రవీంద్ర చే బహుమతులను అందజేస్తారని క్లబ్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు,ప్రగతి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి,బాలాజీ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు రామరాజు, ఫ్రెండ్స్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు, రామసాయి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కొల్లు సత్యం, శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ పెద్దలు ఆర్.సి.హెచ్.అప్పల నాయుడు, రమేష్ బాబు, జి.గోవిందరావు, ఐ.వి. ప్రసాదరావు, వై.నలమహారాజు, ఎం.శ్రీనివాసరావు, ఎస్.ఎస్.ఎన్. కుమార్, తోషిని వాకర్స్ క్లబ్ పెద్దలు బసవ మూర్తి,దేవరాజు తదితర సభ్యులు హాజరయ్యారు.

ప్రతి ఇంటింటికి వెళ్లి ఓటు జాబితాను పరిశీలించాలి

విశాలాంధ్ర-కొమరాడ: ప్రతి ఇంటింటికి వెళ్లి వాటర్ జాబితా పరిశీలించి చేయాలని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పాలకొండ సబ్ కలెక్టర్ రసూల్. బిఎల్ఓలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ రసూల్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ఫారం 6 గురించి తెలియజేసి ఓటర్లగా నమోదు చేయవలసిన బాధ్యత ఎన్నికల అధికారులు, వి. ఆర్. ఓ. లపై వుందని, తొలగింపులపై ఫారం 7 ద్వారా ప్రజలకు తెలియజేసి నోటీసు ఇచ్చి ఎందుకు ఓటు తొలగిస్తున్నామో ఓటరుకు తెలియజేసి మాత్రమే ఓటు తొలిగించాలని తెలిపారు. ఒకరికి ఒక ఓటు మాత్రమే ఉండాలని, ఇతర జిల్లాలో లేక నియోజకవర్గంలో అదనంగా నమోదై ఉంటే క్షుణ్ణంగా పరిశీలించి తొలిగించాలని అన్నారు. ఐటిఐ. పాలిటెక్నిక్, డిగ్రీ, పీజీ.మెడికల్. కాలేజీలలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి కొత్తగా ఓట్లు నమోదు చేయాలని తెలియ జేశారు. ఓటరు లిస్టులలో ఫోటో స్పష్టంగా ఉందో లేదో చూసుకొని పక్కా ఫోటో పొందుపర్చాలన్నారు. ఇంటిం టికి వెళ్లి సర్వే నిర్వహించాలని వలసలు వెళ్లిన వారి లిస్ట్ పక్కాగా ఉండాలని, ఒకే ఇంట్లో 10 ఓట్లుమించి ఉంటే క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. జాబితా పక్కాగా ఉండేవిధంగా బిఎల్వోలు కృషి చేయాలన్నారు. అలాగే వాటర్ జాబితాలో చేర్పులు మార్పులు తొలగింపులకు సంబంధించి పత్రాలను ప్రజల నుంచి స్వీకరిం చాలన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంలో నిమగ్నం అవుతూనే పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమగు సదుపాయాలను పరిశీలిం చాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో మరుగు దొడ్లు, విద్యుత్, డబుల్ డోర్ రూమ్స్ తదితర సౌర్యాలు ఉన్నదీ లేనిదీ ఇప్పటి నుండే తనిఖీ చేయాలని ఆయన సూచించారు. ఎన్నికలకు పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉంటే ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహిం చవచ్చని, దానికి ప్రతిఒక్క అధికారి అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ రాధాకృష్ణ ఎంపీడీవో ఎం మల్లికార్జున రావు బిఎల్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

నిరాధార విమర్శలు కాదు... సత్తా ఉంటే సమస్యలు చూపండి...

వైసీపీ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణీ హితవు

విశాలాంధ్ర-కురుపాం: తెలుగుదేశం పార్టీ నాయకులు నిరాధారమైన ఆరోపణలు, వ్యక్తి గత విమర్శలకు ఇచ్చిన ప్రాధాన్యత ప్రజా సమస్యలపై చూపితే ప్రజలు ఆదరిస్తారని టీడీపీ నాయకులకు వైసీపీ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణీ హితవు పలికారు. కురుపాం నియోజకవర్గంలో టీడీపీ భవిష్యత్ కు బస్సుయాత్ర నిర్వహణ తీరుపై ఎమ్మెల్యే బుధవారం స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు దేశం పార్టి వారెంటీ అయిపోయినందునే భవిష్యత్ కు గ్యారెంటీ యాత్ర చేస్తున్నారని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న తనపై వ్యక్తిగత విమర్శలు, ఆరోపణలను చేసేందుకు తెదేపా నాయకులు వెచ్చించిన సమయంలో నియోజకవర్గ సమస్యలపై చూపలేకపోయారనీ అలా చేసి ఉంటే ప్రజాసమస్యలపై టీడీపీ పార్టికి బాధ్యత ఉందని భావించేవారేమోననీ ఎద్దేవా చేశారు.అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనా లో ఐదుమండలాలో అన్ని గిరిశిఖర గ్రామాల కూ శాస్వత బి.టి రహదారి సౌకర్యాలు ,ఇతర మౌలిక వసతులు అభివృద్ధి చేశామని అన్నారు. ఇటీవల మాజీమంత్రి చేసిన జిఓ నంబర్164అడ్డుకున్నట్లు చేసిన ఆరోపణలు ఆధారాలను చూపిస్తూ తోసి పుచ్చారు.రైతులు సమస్యలు , సాగునీటి సమస్యలు పై మాట్లాడే నైతిక హక్కు టీడీపీకి లేదని అన్నారు. ఎమ్మెల్యే గా, మాజీమంత్రి గా ఉంటూ అక్రమ ఆస్తులు కూడపెట్టినట్లు చేస్తున్న ఆరోపణలను సత్తా ఉంటే ఆధారాలు తో ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. మాజీమంత్రిలు, అగ్రనాయకులు వస్తున్నారని ప్రచారం చేసిన పార్టీ కనీసం ఒక్క సమస్య పైన నోరు మెదపలేదని విమర్శించారు. కురుపాం నియోజకవర్గంలో చేపట్టిన బస్ యాత్ర... తుస్సు యాత్ర అయింది.. కురుపాంలో బస్‌యాత్ర ఫైల్ అవుతుందని తెలిసే ముఖ్యనేతలు హాజరుకాలేదని ఆరోపించారు.టీడీపీ నియోజకవర్గ బహిరంగ సభకు 150 మంది కూడా రాకపోవడం సిగ్గుచేటని కురుపాం నియోజకవర్గంలో పుష్పశ్రీవాణి అవినీతి చేసిందని అంటున్నారు.. ఒక్క ప్రూఫ్ అయిన ప్రజలకు చూపించండి... 150 కోట్లతో కురుపాం లో ఇంజనీరింగ్ కళాశాల పనులు జరుగుతున్నాయి ఇది అభివృద్ధి కాద..టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ గ్రామమైన తాడికొండలో 2 కోట్లతో రోడ్డు నిర్మిస్తున్నాం, 50 లక్షలతో పాఠశాలకు నాడు నేడు పనులు చేపడుతున్నాం, 30 లక్షలతో ప్రభుత్వ ఆస్పత్రి పునర్నిర్మాణం పనులు చేస్తున్నాం, 20 లక్షలతో ప్రాథమిక పాఠశాల భవనం నిర్మిస్తున్నాం.. ఇది అభివృద్ధి కాదా.. గడప గడపకు కార్యక్రమంను ఎంతమంది టిడిపి నేతలు అడ్డుకోవాలని చూసిన, గొడవలు సృష్టించిన కార్యక్రమంను ఎవరు ఆపలేరని అన్నారు.

చిన్న చిన్న పరిశ్రమలకు చేయూత : పిడి కిరణ్ కుమార్



విశాలాంధ్ర-కొమరాడ: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రుణాలు ఇచ్చి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల చర్యలు చేపడుతున్నట్లు అన్నారు. బుధవారం వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్ మాట్లాడుతూ స్త్రీలకు పురుషులకు చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెగా రుణమేళాలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలందు చేసేందుకు చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యులకు జీవన ఉపాధి కల్పించుటకు నిమిత్తం ఈజిపి పిఎం ఎఫ్ఎం, తదితల్లో భాగంగా రుణాలు అందజేసేందుకు పూర్తిస్థాయిలో చేరు కోవాలని అన్నారు. ప్రాజెక్టు ప్రియారిటి వర్క్ పైన లక్ష్యాలకు రీచ్ అయ్యేవిధంగా సిబ్బంది ప్రణాళికలు తో లక్ష్యాలు చేరుకోవాలని ఆదేశించారు. అలాగే రుణాలతో ఏవిధంగా మహిళా సంఘాల సభ్యులు అభివృద్ధి కావాలి అనే అంశాలపై వారికి అవగాహన కూడా కల్పించాలని అన్నారు. అలాగే ఎప్పటికీ శ్రీనిధి ఉన్నది ద్వారా ఇచ్చిన రుణాలకు సంబంధించి రికవరీ పై సిబ్బందితో ఆరా తీశారు. ప్రతి ఏడాది లక్ష్యాలు మేరకు రుణాలు పంపిణీ చేస్తున్న ఆ విధంగా రికవరీ అవ్వడం లేదని అన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ ఏపిఎం వెంకటరమణ, సీసీలు ఈవో ఏలు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా ప్లినరీ సమావేశాలు జయప్రదం చేయండి : ఎస్‌ఎఫ్‌ఐ

విశాలాంధ్ర-బెలగాం: ఎస్ఎఫ్ఐ పార్వతీపురం మన్యం జిల్లా ప్లినరీ సమా వేశాలు ఈనెల 30, 31 తేదిలలో సాలూరు పట్టణంలో నిర్వహించబడుతుందని, ఈ ప్లినరీ సమావేశాలను విద్యార్థులు, విద్యావంతులు, మేధావులు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి. పండు, పి. రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో ప్లినరీకి సంబందించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాసంత్సరం ప్రారంభ దశ నుండి విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలపై అధ్యాయం చేసి, నిర్ధిష్ట ప్రణాళికతో భవిష్యత్తు విద్యార్థుల సమస్యల పరిష్కారం దిశగా కార్యక్రమాలు రూపొందించబడునని వాటికి ఈ ప్లినరీ సమావేశాలు వేదికగా నిలుస్తున్నదని, జూలై 30, 31 రెండు రోజుల పాటు సాలూరు పట్టణంలో జరుగు ప్లినరి సమావేశాలకు జిల్లా నలుమూలల నుండి ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు, జిల్లా, రాష్ట్ర నాయకత్వం హాజరు కానున్నారని భవిష్యత్ విద్యారంగ అభివృద్ధికి జరుగుతున్న ఈ ప్లినరీ వేదిక జయప్రదంకై విద్యార్థిని, విద్యార్థులు, మేధావులు, అభ్యదయవాదులు హార్థిక, ఆర్థికంగా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సింహాచలం, కె. భాస్కరరావు, శైలజ, హేమలత పాల్గొన్నారు.

ఉపాధి.. సిబ్బందితో ఎంపీడీఓ వారపు సమీక్ష

విశాలాంధ్ర-తెర్లాం: మండలం పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో వారపు సమీక్షను నిర్వహించిన గౌరవ ఎంపీడీఓ ఈ సంద ర్భంగా కొత్తపనుల గుర్తింపు, హౌసింగ్ పనిదినాల కల్పన, చెత్తనుండి సంపద కేంద్రముల నిర్మాణాలు, పనుల నిర్వహణ, వాటి వివరాలు, వేతన పనుల బిల్లుల చెల్లింపులు, ఎమ్.బుక్ నిర్వహణలి తదితర అంశాలపై సమీక్షను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ ఎంపీడీఓ మాట్లాడుతూ చెత్త నుండి సంపద కేంద్రములు పూర్తి స్థాయిలో పూర్తిచేసి త్వరగా ఆచరణకు నోచుకోనేలా చర్యలను తీసుకోవాలని, నూతన పనులను గుర్తించి అమలుకొరకు సిఫార్సు చేయాలని, గడచిన పనుల కాలం నాటి బిల్లులు ఎక్కడైనా పెండింగ్ వుంటే తక్షణమే పూర్తి చేయాలని, ఎం.బుక్ నిర్వహణలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా పక్కాగా పూర్తిచేయాలని ఎంపీడీఓ ఆదేశించారు.

మధుపాడలో కుటుంబ వైద్య సేవలు

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని మధుపడ గ్రామంలో బుధవారం కుటుంబ వైద్యుని సేవలు నిర్వహించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనూజ్ రాయి పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు అవసరమైన రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి వైద్య సేవలు అందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్ పి సంధ్య ఆరోగ్య కార్యకర్త లీలావతి ఆశా కార్యకర్తలు సరళ గౌరీ డీఈవో సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల లక్ష్యాన్ని సాధించాలి

విశాలాంధ్ర-గజపతినగరం: ఉద్యాన పంటల లక్ష్యాన్ని సాధించాలని గజపతినగరం మండల ఉపాధి హామీ పథకం ఏపీవో సిహెచ్ రామారావు ఆదేశించారు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో క్షేత్ర సహాయకులకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 40 ఎకరాలలో ఉద్యాన పంటల లక్ష్యం కాక ఇంతవరకు 27 ఎకరాల ప్లాంటినేషన్ జరిగిందన్నారు మిగిలిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు ఇంకా లబ్ధిదారులు ఎవరైనా ఉంటే గుర్తించాలన్నారు.

కలెక్షన్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.కళావతి

విశాలాంధ్ర-సీతంపేట: కడగండి ప్రాంత గిరిజన రైతులు గత 4 సంవత్సరాల క్రితం 10 మంది సభ్యులతో ఏర్పాటు అయ్యి సుమారు 806 మంది రైతులతో వనసహజ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఏర్పాటు అయ్యి వీరి సమక్షంలో నిర్మితమైన కలెక్షన్ సెంటర్ ను భవనంను ఎమ్మెల్యే కళావతి ప్రారంభించారు.ఈ భవన నిర్మాణం కు నాబార్డ్ నిధుల ద్వారా ఆర్ఫ్ సంస్థ, హార్టికల్చర్ వారి సహాయ సహకారాలతో సుమారు రూ15 లక్షల అంచనా యూనిట్ ధరతో నిర్మితం అయిన దీనికి రూపాయి రూ11.25 లక్షల రూపాయలు హార్టికల్చర్ సంస్థ ద్వారా సబ్సిడీ రూపంలో మిగిలిన మొత్తం ఈ సంస్థ పెట్టుబడి సమకూర్చడం జరిగింది.ఈ కలెక్షన్ సెంటర్ ముఖ్య ఉద్దేశం గిరిజన ప్రాంతాలలో గిరిజన రైతులు పండిస్తున్న వివిధ రకాల పంటలు అయిన జీడి మామిడి, పసుపు, పైనాపిల్, చెట్టు పనస, సీతాఫలం, అల్లం, చీపురు, కందులు, రాగులు, చిరుధాన్యాలు వంటి పంటలు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నిల్వ ఉంచుటకు, దళారీ వ్యవస్థ ను రూపుమాపి రైతులు వారి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడానికి ఈ సంస్థ ద్వారా సహాయాలు అందిస్తారు.ఈ కార్యక్రమంలో శాసన సభ్యుల వారితో పాటు డిడిఎం నాబార్డ్ టి.నాగార్జున, హార్టికల్చర్ ఏ.డి.కె సత్యన్నారాయణ, ఆర్ఫ్ సంస్థ డైరెక్టర్ ఎస్.సన్యాసిరావు,జెడ్పీటీసీ సవర లక్ష్మి, జెడ్పీటీసీ కోఆప్షన్ సవర లక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్.మోహనరావు,స్థానిక సర్పంచ్లు, ఎంపీటీసీ లు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పవన్ అభిమానులుగా సిగ్గు పడుతున్నాం..

జనసేనానిపై వాలంటీర్లు ఆగ్రహం

నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద నిరసన

చెప్పులు చూపిస్తూ హెచ్చరిక



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కథానాయకుడిగా పవన్ కల్యాణ్‌ను అభిమానించే వారిలో మేమూ ఉన్నాం. ఆయన వీరాభిమానులం. కానీ, ఆయన ఇప్పుడు చేసిన వ్యాఖ్యలపై సిగ్గు పడుతున్నాం. రాజకీయాలు చేయాలనుకుంటే.. మరోలా చేసుకోవాలి. ప్రజా సేవ చేస్తున్న మమ్మల్ని ఉగ్రవాదుల మాదిరి పోలుస్తున్నాడు. తక్షణమే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలి. లేకుంటే తగిన గుణపాఠం చెబుతాం..' అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై వాలంటీర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఏలూరు సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ వాలంటీర్ల వ్యవస్థపై చేసిన వివాదస్పద వ్యాఖ్యలను ఖండిస్తూ నియోజకవర్గంలోని వాలంటీర్లు బుధవారం విజయనగరం నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. పవన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. జనసేనాని పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే తగిన గుణపాఠం చెబుతామని చెప్పులు చూపిస్తూ హెచ్చరించారు. వీరి నిరసనకు వైఎస్సార్‌సీపీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు నాగమణి, జ్ఞానేశ్వరి, దేవి తదితరులు మీడియాతో మాట్లాడారు. తమకు వస్తున్న రూ.5 వేల గౌరవ వేతనం కోసం ఏ రోజూ ఆలోచించడం లేదని.. ప్రజలకు సేవ చేస్తున్నట్లు గర్వంగా చెప్పగలమని అన్నారు. తామంతా విద్యావంతులమని, చెప్పుడు మాటలు వినే అమాయకులం కాదన్నారు. ఒంటరి మహిళల వివరాలు తమకెందుకని ప్రశ్నించారు. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటింటికీ వెళ్లి అవ్వాతాతలకు, ఏ ఆధారమూ లేని వితంతువులకు పింఛన్ డబ్బులు ఇస్తున్నప్పుడు వారంతా సంతోషంగా వాలంటీర్లను ఆశీర్వదిస్తారని గుర్తు చేశారు. ఆ సమయంలో తమకు ఎంతో ఆనందం కలుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే వారధులు వాలంటీర్లు అని స్పష్టం చేశారు. తమపై అక్కసుతోనే పవన్ ఇటువంటి వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. తక్షణమే యావత్ వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

నిస్వార్థ సేవకులు వాలంటీర్లు

వాలంటీర్లు నిస్వార్థ సేవకులని రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మండలి డైరెక్టర్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సంగంరెడ్డి బంగారునాయుడు, మండల అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు తెలిపారు. చంద్రబాబు సలహాలతో వాలంటీర్లపై పవన్ కల్యాణ్ విషం చిమ్మితే సహించేది లేదని, ప్రజలంతా తిరగబడతారని హెచ్చరించారు. వాలంటీర్ల నిరసనకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమయంతో సంబంధం లేకుండా నిజాయితీగా, క్రమశిక్షణగా పనిచేస్తూ, నిరంతరం అందుబాటులో ఉంటూ, సంక్షేమ పథకాలను ప్రజలకు వాలంటీర్లు చేరవేస్తున్నారని తెలిపారు. పవన్‌కు చేతనైతే ప్రజా సమస్యలను పరిష్కరించడానికి పోరాటాలు చేసుకోవాలని హితవు పలికారు. అభంశుభం తెలియని వాలంటీర్లపై అక్కసు వెళ్లగక్కవద్దని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ కు ఏ హోదా ఉందని కేంద్ర నిఘా వర్గాలు ఆయనకు సమాచారం అందజేశాయని ప్రశ్నించారు. ఇటువంటి హాస్యాస్పద వ్యాఖ్యలను మానుకోవాలని హెచ్చరించారు. తక్షణమే పవన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ ఎస్వీవీ రాజేష్, నగర అధ్యక్షుడు ఆశపు వేణు, ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, జోనల్ ఇన్‌ఛార్జిలు కృష్ణారావు, ముచ్చు శ్రీను, అల్లు చాణక్య, పలువురు కార్పొరేటర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్లకు పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలి

విశాలాంధ్ర-పాచిపెంట: వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను వైసీపీ నాయకులు, ఎంపిపిబి ప్రమీల ,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు డోల బాబ్జి దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బాబ్జి నినాదాలు చేసారు. వలంటీర్లు వల్ల మహిళలకు రక్షణలేదని కించపరిచే విధంగా మాట్లాడటం సమంజసం కాదని ఆయన ఆ విదంగా మాట్లాడినందుకు వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు. 50 ఇళ్ల కు ఒక వలంటీరు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జగన్ ఆశయాలు నిలబెట్టి ఒకటవ తేదీ తెల్లవారక ముందే పింఛను అందిస్తున్నారని ఈ విధంగా కించపరచడం సమంజసం కాదన్నారు. వెంటనే అరెస్ట్ చేయాలని ఎంపిపి ప్రమీల డిమాండ్ చేసారు. కార్యక్రమంకు పాచిపెంట శ్రీను, కొత్త మామిడి రామ కృష్ణ,మజ్జి వెంకటరావు,మీసాల ఆదినారాయణ తదితరులు హాజరయ్యారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-వేపాడ: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజా సమస్యలు పరిష్కార దిశగా సఫలీకృతం అవుతున్నాయని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడపండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వీలుపర్తి వావిలపాడు గ్రామాల్లో బుధవారం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ఒక సువర్ణ అవకాశము లాంటిదని ఇందులో 11 రకాల సేవలతో పాటు ఎలాంటి సమస్యనైనా తక్షణమే పరిష్కరించుకునేందుకు వీలుందన్నారు. అలాగే సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచిత రీతిన సేవలు పొందగలుగుతారన్నారు. రాష్ట్రంలో వైయస్ జగన్ ముఖ్యమంత్రి కాకుంటే ఈ సమస్యలు పరిష్కారం అయ్యేవా ఒకసారి ఆలోచించాలని హితవు పలికారు. అలాగే సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అనంతరం కౌలు రైతు కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, కుటుంబ ధ్రువీకరణ పత్రాలు, ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జడ్పిటిసి శానాపతి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గబాబు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, ఆయా గ్రామాల సర్పంచులు శానాపతి లీల,బీల రాజేశ్వరి, వీలుపర్తి గ్రామ ఉపసర్పంచ్ నాయుడు గోకేడ అచ్చం నాయుడు, సోంపురం ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ, ఆయా గ్రామాల పెద్దలు శానాపతి అప్పారావు, గోకాడ సత్యం నాయుడు, రావాడ వెంకటరావు, బీల సతీష్, సచివాలయ కన్వీనర్లు బాదిరెడ్డి శంకరరావు, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ సాయికిరణ్ పట్నాయక్, తహసిల్దార్ ప్రసన్నకుమార్ పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను నిరసిస్తూ వాలంటీర్లు నిరసన ర్యాలీ

- ఎస్.కోట దేవి జంక్షన్ వద్ద పవన్ దిష్టిబొమ్మ దహనం
- పవన్ పై చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్లో ఫిర్యాదు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : పవన్ కళ్యాణ్ ఏలూరు సభలో తమపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ వాలంటీర్లు, వారికి మద్దతుగా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, వెలమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నెక్కల నాయుడు బాబు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం భారీ ర్యాలీ చేపట్టారు. ఎస్.కోట దేవి జంక్షన్ వద్ద పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కి ఏం తెలుసని వాలంటీర్లు మహిళలను తరలించే బ్రోకర్లని వ్యాఖ్యలు చేశారో వెల్లడించాలని, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళల మిస్సింగ్ కేసుల వెనుక వాలంటీర్ల హస్తం ఉందని మీతో అన్న కేంద్ర నిఘావర్గాల ఉన్నతాధికారి ఎవరో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన వాలంటీర్ల వ్యవస్థను కేంద్రంలోని నీతి ఆయోగ్ తో పాటు కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రశంసించారన్న విషయం పవన్ కళ్యాణ్ కు తెలియదా అని ప్రశ్నించారు. కరోనా మహమ్మారి విజృంభించిన రెండేళ్లు వాలంటీర్లు కరోనా రోగుల ఇళ్లకు వెళ్లి నిత్యావసర వస్తువులు, భోజనాలు అందజేసిన సేవలు, ప్రతి నెలా ఠంచన్గా వృద్ధులు, వికలాంగులకు, వితంతవులకు పింఛన్ల సొమ్మును నయా పైసా అవినీతి లేకుండా అందజేస్తున్న విషయం గుర్తు లేవా పవన్ అన్నారు. వాలంటీర్ల సేవలను మెచ్చుకోపోయినా ఫర్వాలేదని, వారు ఉమెన్ ట్రాఫికింగ్ కి పాల్పడినట్టు విమర్శలు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ వెంటనే వాలంటీర్లకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని , లేనిపక్షంలో మీ సంగతి వాలంటీర్లు చూసుకుంటారని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ తమపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. వెంటనే పవన్ పై చర్యలకు డిమాండ్ చేస్తూ వాలంటీర్లు ఎస్.కోట పోలీసు స్టేషన్లో ఎస్.ఐ జె.తారకేశ్వరరావుకి ఫిర్యాదు చేశారు. పవన్ కళ్యాణ్ కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున వాలంటీర్లు, వైఎస్సార్సీపీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో వైఎస్సార్సీపీ రాష్ట్ర డైరెక్టర్ వాకాడ రాంబాబు, సీనియర్ నాయకులు మోపాడ కుమార్, షేక్ రెహమాన్, కె.రంగా, పినగంటి జగదీష్, కె.పాల్ కుమార్, ముమ్ములూరి సోంబాబు, పార్వతి, మోపాడ ఈశ్వరరావు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, సర్పంచులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

రాజ్యాధికారాన్ని సాధించేందుకు బీసీలంతా ఐక్యం కావాలి

రాష్ట్ర బీసీ సంఘ నాయకుడు బోడె రామచంద్ర యాదవ్ పిలుపు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాజ్యాధికారాన్ని సాధించేందుకు బీసీలంతా ఐక్యం కావాలని రాష్ట్ర బీసీ సంఘ నాయకుడు బోడె రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. బీసీల రాజ్యాధికారం లక్ష్యంతో ఆయన నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా విజయనగరంలో స్థానిక బీసీ నాయకుడు ఇశరపు శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. స్థానిక మెసానిక్ టెంపుల్ లో జరిగిన బీసీ సింహ గర్జన సభలో బీసీలను ఉద్దేశించి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 85 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీల ఓట్లతో అగ్రకులాలు దశాబ్దాలుగా పరిపాలన సాగిస్తున్నాయని, వీరిని ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటున్న అగ్రకులాలు వారి సంక్షేమానికి మాత్రం కృషి చేయడం లేదని తీవ్రంగా విమర్శించారు. రైతులు ప్రభుత్వ ప్రోత్సాహం కరువై కుదేలవుతున్నారని, పరిశ్రమల స్థాపన లేక ఉన్న పరిశ్రమలు ప్రోత్సాహం కరువై పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతుండడంతో రాష్ట్రంలో నిరుద్యోగ యువత నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక దోపిడీ అధేయచ్ఛగా జరుగుతుండడంతో పనులు లేక భవన నిర్మాణ కార్మికులు ఆకలి మంటలతో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ దేవాలయాలు కూల్చివేతలకు గురై అర్చక పురోహితులు రోడ్డున పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిలదీసిన దళితులపై దాడులు చేసి విచ్చలవిడిగా చంపుతుండడంతో నిలువ నీడ కరువై దళితులు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి మారాలంటే బీసీల నాయకత్వంలో రాజ్యాధికారం రావాలని పిలుపునిచ్చారు. బిసి నాయకుడే ముఖ్యమంత్రి కావాలని సూచించారు. ఈ పరిస్థితుల్లో కొత్త పార్టీ ఆవిర్భవించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనెల 23న కొత్త పార్టీ ఆవిర్భావ సభకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇసరపు శేఖర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో బీసీ నాయకులు జాగరపు ఈశ్వర ప్రసాద్, మన్యాల కృష్ణ, దువ్వ చిన్నయ్య, గదుల వెంకటరావు, గోపాలరావు, రమణ, తుమ్మి లక్ష్మి రాజ్యం, ముల్లు వెంకటరమణ, విజయవాడ కార్పొరేటర్ మల్లికార్జున రావు, బండి సత్యం నాయుడు, ఇప్పిలి రాములప్పడు తదితరులు పాల్గొని ప్రసంగించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బీసీ నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

జగనన్న సురక్ష ద్వారా 11రకాల సేవలు

ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వందలాది మంది ఆర్జీదారులకు 11 రకాల సేవలను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే జోగారావు అన్నారు.బుధవారంపురపాలక సంఘం పరిధిలో గల జగన్నాథపురం-1, జగన్నాథపురం-2 సచివాలయంలం పరిధిలో గల 1, 2, 29 %ు% 30 వార్డులకు చెందిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఏఒక్కరు, ఏ కుటుంబమూ కూడా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు దూరం కాకూడదు అన్న ఏకైక లక్ష్యంతో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయాలనే ఉద్దేశంతో ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ప్రభుత్వ అధికారిక ధృవీకరణ పత్రాలను కేవలం వారం రోజుల వ్యవధిలోపలనే ప్రజల ముంగిటకే అధికార యంత్రాంగం వచ్చి ఉచితంగా అందచేసే గొప్ప కార్యక్రమం అని, ప్రజల యొక్క ప్రతీ అవసరాన్ని గుర్తించి పరిష్కరించే బాధ్యతాయుత ప్రభుత్వం మనదని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి,మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, యిందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, కౌన్సిల్ సభ్యులు,సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-దత్తిరాజేరు : మరడాం గ్రామంలో డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా అవ్వ, తాతలకు శంకర్ ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరంను జిల్లా అందత్వ నివారణ సంస్థ విజయనగరం వారి సౌజన్యంతో బుధవారం సర్పంచ్ పోతల రామలక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 200 మంది పేషెంట్లు కు తనిఖీ నిర్వహించి వైద్య పరీక్షలు చేయగా 55 మంది పేషెంట్లను కంటి ఆపరేషన్ కి తీసుకు వెళ్లడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, వైసిపి నాయకులు, ఎంపీటీసీ కొన్నా లక్ష్మి, వైసీపీ నాయకులు పోతల శంకరరావు, కొన్నా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శాకాంబరి అమ్మవారిగా జామి ఎల్లారమ్మ తల్లి

విశాలాంధ్ర-జామి: జామి గ్రామ దేవత శ్రీఎల్లారమ్మ అమ్మవారు బుధవారం నుంచి శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. అమ్మవారిని వివిధ రకాల కూర గాయలతో దేవాదాయశాఖ సిబ్బంది, ఆలయ పూజారులు కలిసి అందంగా అలంకరించారు. అమ్మవారి అలంకరణకు అవసరమైన కూరగాయలను స్థానిక ఉపసర్పంచ్ అల్లు పద్మతోపాటు మరికొందరు స్థానికులు, సిబ్బంది కలిసి సమకూర్చారు. శాకాంబరి అమ్మవారిగా దర్శనమిస్తున్న ఎల్లారమ్మను చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. గురువారం అమ్మవారి దర్శనం రోజు కావడంతో మరింత మంది ఎక్కువగా వస్తారని దేవాదాయశాఖ సిబ్బంది భావిస్తున్నారు.

పవన్ దిష్టిబొమ్మను దహనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పార్వతీపురం: పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనంచేసి, ఆయన కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపైన వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా నియోజకవర్గ జనసేన నాయకులు డిమాండ్ చేశారు.బుదవారం వారంతా కలిసి పవన్ కళ్యాణ్ ఫోటోకి పాలాభిషేకంచేశారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నేత అక్కివరపు మోహనరావు, పార్వతీ పురం మండల అధ్యక్షురాలు ఆగురి మణి, బలిజిపేట మండల అధ్యక్షులు బంకురు పోలినాయుడు, సీతానగరం మండల అధ్యక్షుడు పాటి శ్రీనివాసరావు పార్వతీపురం వీర మహిళలు బోనీల గోవిందమ్మ, పైల లక్ష్మి, జనసైనికులు అనిల్ చందక, రాజన బాలు, స్వామి నాయుడు, ఖాతా విశ్వేశ్వరరావు, రెడ్డి కరుణ, అప్పలనాయుడు, చిట్లు గణేశ్వరరావు, గొర్ల చంటి, గుంట్రెడ్డి గౌరీ శంకర్, రాజాన రాంబాబు, కర్రీ మణికంఠ, పైల అప్పలరాజు, పైల శ్రీను, ప్రవీణ్,అక్కెన భాస్కర్, అన్నా బత్తుల దుర్గాప్రసాద్, బలరాం, దుర్గ, కేశవరావు, పోలి నాయుడు, తేజ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెదబూరాడపేటలో టిడిపిలోకి చేరికలు అవాస్తవం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల మండలం పెద బూరాడపేట నుంచి వైసిపి నుంచి టిడిపిలోకి ఎటువంటి చేరికలు లేవని సర్పంచి మక్కువ తౌడమ్మ పేర్కొన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఉనికి చాటుకోవడానికి ఇటువంటి బోగస్ కార్యక్రమాలకు పాల్పడుతున్నారని చెప్పారు. టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్చి కర్రోతు బంగార్రాజు సమక్షంలో మంగళవారం రాత్రి వైసిపి నుంచి టిడిపిలోకి చేరారని వార్త అవాస్తవం చెప్పారు. టిడిపి వారే మళ్లీ కండువాలు వేసుకున్నారని చెప్పారు. టిడిపి గ్రామ అధ్యక్షులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. విలేకరుల సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చారిత్రక నిర్ణయం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేయడం చారిత్రాత్మకమైన నిర్ణయమని ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ గదల బంగారమ్మ పేర్కొన్నారు. వాల్టేరు డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ ఎ మల్లిఖార్జున రెడ్డి, జోనల్ చైర్ పర్సన్ గదల బంగారమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిపోలో అత్యుత్తమ సేవలందించిన ఉద్యోగులను సత్కరించి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా బంగారమ్మ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఆర్టీసీ అభివృద్ధికి సిబ్బంది కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈడిహెచ్ అనిల్ కుమార్, విశాఖ జిల్లా ప్రజా రవాణా అధికారి అప్పలరాజు, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కె వెంకటరావు పాల్గొన్నారు.

శ్రీ చలపతి పాఠశాల విద్యార్థులు అంధులకు విరాళం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక జమ్ము నారాయణపురం వద్ద ఉన్న శ్రీ చలపతి పాఠశాల విద్యార్థులు అందుల సంక్షేమం కొరకు బుధవారం 25,000 స్ఫూర్తి సొసైటీ సభ్యులు రమణకు పాఠశాల డైరెక్టర్ ఎల్ కృష్ణమూర్తి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు రమణ మాట్లాడుతూ శ్రీ చలపతి పాఠశాల విద్యార్థులు అందుల కొరకు విరాళం ఇవ్వడం అభినందించదగ్గ విషయం అన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ రానున్న కాలంలో పాఠశాల విద్యార్థులతో అనేక సేవా కార్యక్రమాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి సతీష్, వైస్ ప్రిన్సిపల్ గోపాలకృష్ణ, అకాడమిక్ డీన్ భువన్ కుమార్ పాల్గొన్నారు.

నేడు ఎస్.కోటలో ఎమ్మెల్యే కడుబండి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు శిరికి రిసార్ట్స్ లో గురువారం జరుగనున్నాయి. ఇక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకి శుభాకాంక్షలు తెలియజేయాలనుకున్నవారి కోసం ఎస్.కోట ఎంట్రన్స్ (ముందు) గల శిరికి రిసార్ట్స్ లో గురువారం ఉదయం 8:00 గంటలనుండి 11:00 గంటల వరకు అందుబాటులో ఉంటారని మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఒకేషనల్ కాలేజీలపై

సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలి

ఏపీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయికిరణ్ యాదవ్

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణ పరిధిలో విద్యా నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా నడుస్తున్న ఒకేషనల్ కాలేజీ లపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దర్యాప్తు చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కాలేజ్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకొని కాలేజీలను సీట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయికిరణ్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన జెండా మహల్ జంక్షన్ వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఒకేషనల్ కాలేజీలో జిల్లా విద్యాశాఖ అధికారులకు కనిపించడం లేదా అనే ఆయన ఎద్దేవా చేశారు ఒకేషనల్ కాలేజీల్లో ఉండవలసిన పూర్తిస్థాయి లేవలను అడ్మిషన్ల టైంలో మాత్రమే ఫోటోలు తీసి సంబంధిత అధికారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఒకేసారి కాలేజీ నిర్వహణకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలైన వ్యక్తిగత మరుగుదొడ్లు తాగునీరు, ప్రాక్టికల్ కి అవసరమైన లేబరేటరీ సౌకర్యం కల్పించకుండా ప్రాక్టికల్ ఫీజుల పేరుతో విద్యార్థుల దగ్గరుండి అధిక మొత్తంలో ఫీజులను పశువులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బినామీ అడ్మిషన్లు అధిక మొత్తంలో చేర్చుకొని వారి దగ్గర అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని, అగ్నిమాపక అధికారి నుండి ఫైర్ సెక్యూరిటీ గాని అలాగే బోధించే అధ్యాపకులు సరైన విద్యార్హతలు లేని వారితో ఖాళీ చాలని వేతనాలు ఇస్తూ విద్యా బోధన చేస్తున్నారని ఆరోపించారు. పరీక్షల సమయంలో హెల్పింగ్ ఫీజులు పేరుతో విద్యార్థులు తల్లిదండ్రులు జేబులు గుల్ల చేస్తున్నారని ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి ఒకేషనల్ కాలేజీ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రసాద్ భాను, అనిల్ రాజ్ కమల్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

విశాలాంధ్ర-కురుపాం: గిరిజనాభివృద్ధి,సంక్షేమమే లక్ష్యం గా పనిచేస్తూ గిరిజన పక్షపాతి గా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని మాజీమంత్రి ఉపముఖ్యమంత్రి ,గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణీ అన్నారు. బుధవారం మండలం లో జి. శివడ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంటిజోల, తాటిపాడుగూడ, కించాయి గూడ, పెద్ద అంటి జోల గిరిజన గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాతీరు నేరుగా ప్రజలను అడిగి తెలుసుకొని ఇంకేమైనా సమస్యలుంటే సచివాల సిబ్బందికి, వాలంటరీలకు తెలియజేయాలని సూచించారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు ద్వారా కలిగిన లబ్ధి వివరాలు తో కూడిన కరపత్రాలు ను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బి. మిన్నారావు,ఎంపిపి శెట్టి పద్మావతి, జెడ్పిటిసి సభ్యులు జి. సుజాత, జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ నిసార్, మండల కన్వీనర్ ఐ.గౌరీశంకర్,వాణిజ్య విభాగాల వైసిపి జిల్లా అధ్యక్షులు అంధవరపు కోటేశ్వరరావు, వైసీపీ సీనియర్ నాయకులు గురుబిల్లి రాజరావు , వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెదేపా తొలగించింది ...వైసిపి ఆదరించింది..

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మండల కోఆర్డినేటర్స్

విశాలాంధ్ర-కురుపాం: సాక్షర భారత్ (వయోజన విద్య శాఖ) లో 8 సంవత్సరాలు పాటు పనిచేసిన మండల కోఆర్డినేటర్స్ ను తెలుగుదేశం ప్రభుత్వం తొలగించడం జరిగింది. అప్పట్లో పాదయాత్ర చేస్తున్న ప్రస్తుత సీఎం వై.యస్. జగన్మోహన్ రెడ్డిని మండల కోఆర్డినేటర్స్ అందరూ పలు జిల్లాలలో కలిసి వారికి తమ సమస్యను విన్నవించారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్స్ కు ఖచ్చితంగా న్యాయం చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు సీఎం మండల కోఆర్డినేటర్స్ కు స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో మండల రిసోర్స్ కోఆర్డినేటర్లుగా ఉద్యోగాలు కల్పించారు. ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు కల్పించిన ముఖ్యమంత్రిని మండల కోఆర్డినేటర్స్ రాష్ట్ర యూనియన్ నాయకులు ఇటీవల తాడేపల్లిలో క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందులో భాగంగా నేడు ఆర్డర్లు అందుకున్న నేపథ్యంలో కురుపాం నియోజకవర్గం లోని ఐదు మండలాలకు చెందిన మండల రిసోర్స్ కోఆర్డినేటర్లు బుధవారం కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి కి చినమేరంగిలో తన అతిథి గృహములో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నియోజకవర్గంలో గల ఐదు మండలాల మండల రిసోర్స్ కోఆర్డినేటర్లు జి. ఢిల్లీశ్వరరావు, పి జైరామ్, సిహెచ్ వైకుంఠరావు, రామకృష్ణ, రామారావు ఉన్నారు.

సంబర పిహెచ్సీలో మహిళా ఉద్యోగులపై వేధింపులు

విశాలాంధ్ర-మక్కువ: మండలంలోని సంబర పిహెచ్సిలో మహిళా ఉద్యోగులపై వైద్యాధికారులు వేధింపులకు గురి చేస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఇటీవలే మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో సంబర గ్రామానికి చెందిన రెండవ ఏఎన్ఎం తనను లైంగికంగా వేధించారంటూ ఫిర్యాదు వైద్యాధికారిపై చేశారు. నచ్చినవారిని సంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నట్లు చూపించుకొని జిల్లా కార్యాలయాల్లో వారితో పనులు చేయించుకోవడం వంటి పలు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రజారోగ్యంపై దృష్టి సారించి వైద్య సిబ్బంది పనితీరు మెరుగుపడేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

జగన్ పాలనలోనే అర్హులకు సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కంబాల, పాలవలస

విశాలాంధ్ర-వంగర : జగనన్న నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందాయని రాజాం శాసనస భ్యులు ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎంపీపీ సురేష్ ముఖర్జీ అన్నారు. బుధవారం వంగర మండలంలో కొప్పరవలస సచివాయ పరిధిలో రుషింగి గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం స్థానిక సర్పంచ్ భాగ్యలక్ష్మీ శ్రీనివాస్, అధ్వర్యం లో నిర్వహించారు.వారు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. అదే విదంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచనతో పరిపాలన చేస్తే, నేడు మన ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలను వివరిస్తూనే మరోవైపు స్థానిక సమస్యలకు పరిష్కార మార్గాలు చూపినట్లు తెలిపారు.ఏగడప వద్దకు వెళ్లినా ప్రజలు ఈ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై నమ్మకాన్ని వెలిబుచ్చారని అన్నారు. స్థానికంగా సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చిన వెంటనే పరిష్కార మార్గాలు చూపినట్లు చెప్పారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో సమస్యలు ఉన్నాయని, వాటిని కూడా పరిష్కరించనున్నట్లు తెలిపారు.

నగర అభివృద్ధే ధ్యేయంగా సమష్టి కృషి : మేయర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగర అభివృద్ధే ధ్యేయంగా సమష్టి కృషి జరుగుతుందని మేయర్ విజయలక్ష్మి, ఫ్లోర్‌లీడర్ ఎస్ వివి రాజేష్ అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయరు విజయలక్ష్మి అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. మొత్తం 44 అంశాలకు ఆమోదం తెలుపుతూ సమావేశం తీర్మానించింది. 35 పనులు చేపట్టేందుకు నిర్ణయించారు.ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ నగర అభివృద్ధే ధ్యేయంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సలహా సూచనలతో అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. సమావేశంలో ఫ్లోర్‌లీడర్ ఎస్‌వివి రాజేష్, కమిషనర్ ఆర్ శ్రీరాములనాయుడు, కార్పొరేటర్లు పట్నాన పైడిరాజు, పిన్నింటి కళావతి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కుక్కల దాడిలో ఐదు గొర్రెలు మృతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలం, వెంకటరమణపేట పంచాయతీ దాంపురం గ్రామానికి చెందిన బూసర్ల చంటి అనే యజమానికి చెందిన ఐదు గొర్రెలపై ఆరు కుక్కలు దాడి చేయడంతో బుధవారం మృతిచెందాయి.వెంకట రమణ పేట శివారు గార్డు కోళ్ల ఫారానికి చెందిన కుక్కలు దాడి కారణంగా రూ.30 వేల విలువైన ఐదు గొర్రెలను నష్టపోయినట్టు బూసర్ల చంటి వాపోయాడు.

వరిలో నారుమడి యాజమాన్యంపై సూచనలు

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని శ్రీరంగ రాజపురం గ్రామంలో ఏవో సిహెచ్ ధనలక్ష్మి బుధవారం క్షేత్ర సందర్శన చేశారు నారుమడిని మూడుసార్లు దమ్ము చేసి చదును చేసి నారు పెట్టుకొని తీసుకోవడానికి వీలుగా కాలువలు చేసుకోవాలన్నారు ఈ సందర్భంగా రైతులకు ఆరు రకాల సూచనలు అయినటువంటి నారుమడి 5 సెంట్లు ఉండాలని 3. 2 కిలోల నత్రజని ఒక కిలో బాశ్వరం 1 కిలో పోటాష్ వేసుకోవాలని విత్తనాన్ని సిలింద్ర నాశినితో శుద్ధిచేసి చెల్లుకోవాలని జింకు లోపాన్ని గమనించాలని మొదలగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వినయ్ రైతులు పాల్గొన్నారు.

నేడు బూత్‌లెవెల్ సమావేశం

విశాలాంధ్ర-పాచిపెంట: పాచిపెంట తాసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం బూత్ లెవెల్ అధికారుల సమావేశం నిర్వహించనున్నట్లు తహసిల్దార్ ఎం రాజశేఖర్ తెలిపారు 2024 ఎన్నికలకు గాను ఓటర్ల జాబితా పై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని సమావేశంకు బూత్ లెవెల్ అదికారులు హాజరు కావాలని కోరారు.

శ్మశానం లేక అవస్థలు

వీలుపర్తి సురక్ష గ్రామ సభలో దళిత నాయకుడు ఆవేదన

విశాలాంధ్ర-వేపాడ: మా తాతల నాటి నుండి గ్రామంలోని ఎస్సీ బీసీ వర్గాలైన రజక నాయి బ్రాహ్మణ కంసాలి వంటి వర్గాల ప్రజలకు శాశ్వతమైన శ్మశాన వాటికి లేకపోవడంతో మృతి చెందిన వారిని దహనం చేసేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నామని స్మశాన స్థలం కేటాయించి ఆదుకోవాలని వీలుపత్తి గ్రామానికి చెందిన దళిత నాయకుడు గుమ్మాల వెంకటరమణ బుధవారం గ్రామంలో నిర్వహించిన సురక్ష గ్రామసభకు హాజరైన స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి బిసి వర్గాలకు చెందిన ఎవరైనా మృతిచెందితే వారు మృతదేహాలను గ్రామ సమీపంలోని కనుమలచెరువు గర్భంలో పూడ్చుకోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలంలో ఇబ్బందులు లేకపోయినా వర్షాకాలం వచ్చిందంటే మూడుకుల లోతు నీటిలో నుంచి శవాలను మోసుకెళ్లి నీటిలోనే చెరువు గర్భంలో పూడ్చుకో కలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మీరైనా స్పందించి స్మశాన స్థలం కేటాయించడంతోపాటు. దానికి రహదారి సౌకర్యం ఏర్పాటు చేయించాలని కోరారు.అలాగే గ్రామంలో గత ప్రభుత్వ కాలంలో ఎస్సీ కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ శిథిలావస్థకు చేరుకుందని దీనిని అభివృద్ధి చేసుకునేందుకు నిధులు మంజూరు చేయాలని ఆ వినతిపత్రంలో కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సురక్ష కార్యక్రమంలో అందజేసే ప్రతి వినతిపత్రం పై పరిష్కారం లభిస్తుందని ప్రజలకు హామీ ఇచ్చారు.

రైతులు రాగిపంటపై దృష్టి సారించాలి



విశాలాంధ్ర-జామి: ఈఏడాది ఖరీఫ్‌లో రైతులు వరి పంటకు బదులుగా లాభదాయకమైఔన రాగి(చోడి) పంటపై దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారి పి. కిరణ్‌కుమార్ సూచించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకుని మన రాష్ట్రంలో వరి స్థానంలో రాగి పంటను సాగు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనికి సంభందించి ఇప్పటికే మండలానికి 60 ఎకరాలకు సరిపడే విత్తనాలు సంచుల రూపంలో చేరాయన్నారు. వీటిని 100శాతం రాయితీపై అసక్తి కలిగిన రైతులకు అందజేస్తామన్నారు. ఒక ఎకరాకు 2నుంచి 2.5 కిలోల విత్తనం సరిపోతుందని తెలిపారు. రైతులు స్వయంగా వేసుకోవచ్చని, ఎకరాకు కేవలం రూ.150 వరకు ఖర్చు అవుతుందన్నారు. వరి పంటలాగే ఎద పద్దతి లోనూ, నారుపోసి ఉడిచే విదానంలో సాగు చేయవచ్చన్నారు. చోడి పంటకు ప్రభుత్వ మద్దతు ధర రూ.3860 వరకు ఉందని, వరి పంటకు రూ.2180 మాత్రమే ఉందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పోషకాహారంగా రాగి జావను అందజేస్తున్న నేపథ్యంలో వచ్చే ఏడాది భారీ స్థాయిలో ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరుగు తుందన్నారు. లాభదాయమైన ఈపంటపై రైతులు ఆసక్తి చూపాలన్నారు.

వృద్ధురాలి మెడలో మూడున్నర తులాల పుస్తెలతాడు చోరీ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అప్పయ్యపేట గ్రామానికి చెందిన వృద్ధురాలి మెడలోని మూడున్నర తులాల బంగారు పుస్తెల తాడును దొంగలించిన సంఘటన బుధవారం పట్టపగలు జరిగింది. వివరాలు పరిశీలిస్తే అప్పయ్యపేట గ్రామానికి చెందిన బురిడి సరోజిని(60) ఆమెభర్త కలిసి సీతానగరం యూనియన్ బ్యాంకుకు బుదవారం మధ్యహ్నాం ఒంటిగంట సమయంలో విచ్చేశారు. బ్యాంకు పనిపూర్తి చేసుకుని తిరిగి బ్యాంకు నుండి 1.30గంటల సమయములో మెయిన్ రోడ్డు వరకు ఒక ఆటోమీద వచ్చారు . అక్కడ దిగిన వారిని మెయిన్ రోడ్డు దగ్గరగల ఒక ఆటోడ్రైవర్ అందులో కూర్చొని ఉన్న మహిళలు చూసి అప్పయ్యపేట వైపు వెళ్తున్నట్లు చెప్పి ఆటో ఎక్కించారు. ఊరిలో ఆటో ఆపకుండా ఊరి చివరన వారిని దించి ఆటో వేగంగా వెళ్ళిపోయింది. దిగినవెంటనే తనమెడలో పుస్తెలతాడు లేకపోవడంతో సరోజనమ్మ ఆందోళనకు గురయ్యారు. వెంటనే గ్రామానికి చెందిన ఎంపీటీసీ బురిడి సూర్యనారాయణను తీసుకొని సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే కేసును నమోదు చేసి దర్యాప్తు ముమ్మరంగా చేస్తున్నట్లు ఎస్ఐ నీలకంఠం తెలిపారు. ప్రధాన రహదారి వద్ద సిసి పుటేజీలు, బ్యాంకులో సీసి పుటేజీలు పరిశీలించారు. ఆటో డ్రైవర్లును, దొంగతనాలుచేసే మహిళల కదలికలను కూడా పరిశోధన చేస్తున్నట్లు ఎస్ఐ నీలకంఠం తెలిపారు.